# గువ్వల గెలుపుతోనే అభివృద్ధి



బల్మూరు: కొండనాగులలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు




గాయపడిన వారిని పరామర్శిస్తున్న గువ్వల అమల

- బల్మూరు మండలంలో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరం
- కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించిన కార్యకర్తలు

బల్మూరు, నవంబర్ 23 : అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గెలుపే లక్ష్యంగా మండలంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం నిర్వహించారు. గురువారం మండలంలోని రామాజీపల్లి, మహదేవపూర్, బాణాల, గోదల్, బల్మూరు తదితర గ్రామల్లో ప్రచారం ముమ్మరం చేశారు. ఇంటింటికీ వెళ్లి తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ లక్ష్మి, విండో చైర్మన్ నర్సయ్య, సీనియర్ నాయకులు కరుణాకర్‌రావు, చుక్కారెడ్డి, బండపల్లి వెంకటయ్య, నాగయ్య ఎంపీటీసీలు ఆంజనేయులు, నారాయణ, సురేందర్‌రావు, లక్ష్మీదేవమ్మ, సర్పంచులు శివశంకర్, పద్మ, కృష్ణయ్య, రేవతి, ప్రియాంకగణేశ్, సువర్ణ, ఉపసర్పంచులు తిరుపతయ్య, రాజు, నిరంజన్, నాయకులు తిరుపతయ్య, రాములు, రమేశ్‌నాయక్, ధారసింగ్, మల్లయ్య, వెంకటయ్య, చంద్రమోహన్, బాలస్వామి, గోవర్ధన్, చంద్రయ్య, నాగయ్య ఉన్నారు.

## దాడి హేయమైన చర్య

కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలపై దాడులు చేయడం హేయ్యమైన చర్య అన్ని అచ్చంపేట ఎమ్మెల్యే సతిమణి గువ్వల అమల అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని మంగళకుంటపల్లి గ్రామంలో సర్పంచ్ ప్రియాంక భర్త గణేశ్, అత్తపై దాడులు చేయడంతో వారిని అచ్చంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న గువ్వల అమల దవాఖానకు వెళ్లి వారిని పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.




# గులాబీ శ్రేణుల ఇంటింటి ప్రచారం



అమ్రాబాద్: ఉడిమిల్లలో ఈవీఎం నమూనాను ప్రజలకు చూపుతున్న బీఆర్ఎస్ నాయకులు

అమ్రాబాద్, నవంబర్ 23: అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు, యువకులు, మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గురువారం పదర మండలంలోని ఉడిమిళ్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను, ఈవీఎం నమూనాను ప్రజలకు చూపుతూ కారు గర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. అమ్రాబాద్ మండల కేంద్రంలో అమ్రాబాద్ గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ శారదశ్రీను, వార్డు మెంబర్లు, బీఆర్ఎస్ శ్రేణులు, మహిళలు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గువ్వల బాలరాజును ఎమ్మెల్యేగా గెలిపించాలని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ఆట పాటలతో ప్రజలకు వివరిస్తూ గువ్వల బాలరాజును గెలుపించుకుందామని వారు తెలిపారు. బీఆర్ఎస్ కు ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందని ముచ్చటగా మూడోసారి గువ్వల గెలుపు ఖాయమని శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు మేలు



పోల్కంపల్లిలో గువ్వలకు మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వంగూరు, నవంబర్ 23 : అచ్చంపేట ఎమ్మెల్యేగా మరోసారి విప్ గువ్వల బాల్‌రాజ్‌ను గెలిపిస్తే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్ పేర్కొన్నారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రచార కమిటీ చైర్మన్ గణేశ్‌రావు ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు సాయన్న, రేణయ్య, నిజాముద్దీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తండాల రూపురేఖలు మార్చిన కేసీఆర్



సారంబడంతండాలో ఇంటింటి ప్రచారంలో నాయకులు

చారకొండ, నవంబర్ 23: గిరిజన తండాలను ప్రత్యేక జీపీలు మార్చి తండాల రూపు రేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని సర్పంచులు రాజునాయక్, అలివేలూశ్రీనూనాయక్, ఎంపీటీసీ లలితా బాల్‌సింగ్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని సారంబండ తండా, కమాల్‌పూర్, నూకలచింతవాడిక తండాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలనలో గిరిజన తండాలు దుస్థితి దుర్భరంగా ఉండేదని, నేడు బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధితో కళకళలాడుతున్నాయని చెప్పారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్, పోడుభూములకు పట్టాలు తదితర పథకాలు అమలు చేస్తూ గిరిజనులకు భరోసా కల్పిస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ అభివృద్ధికి పాటు పడుతున్న విప్ గువ్వల బాలరాజును ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో పూల్‌సింగ్‌నాయక్, డాకునాయక్, కరుణాకర్‌నాయక్, చంద్రునాయక్, గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.

## కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్

అచ్చంపేట టౌన్, నవంబర్ 23 : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ అదేశించారు. గురువారం అచ్చంపేట పట్టణంలో జేఎంజే పాఠశాలలో నియోజకవర్గానికి సంబంధించిన 274 పోలింగ్ కేంద్రాల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాల స్ట్రాంగ్ రూమ్‌లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాలెట్ యూనిట్‌పై బ్యాలెట్ షీట్‌ను సిద్ధం చేయడానికి సీరియల్ నెంబర్లు, అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి అంశాన్ని సీసీ కెమెరాల ఆధ్వర్యంలో పకడ్బందీగా నిర్వహించాలని, ఈవీఎంల కమీషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత పొలిటికల్ పార్టీల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించి, ఈవీఎంల పనితీరుపై పరిశీలించి, వారికి పూర్తిస్థాయి నమ్మకాన్ని కలిగించాలని సూచించారు. ఈవీఎంల పనితీరు, బ్యాలెట్ మిషన్ ద్వారా ఓటింగ్ చేసే ఏ విధంగా ఓటింగ్ చూపిస్తుందో వీవీ ప్యాట్ ద్వారా వారికి చూయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎలక్షన్ అధికారులు పాల్గొన్నారు.

## వైద్యులు అందుబాటులో ఉండాలి

అచ్చంపేట రూరల్, నవంబర్ 23: నల్లమలలో వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్ అన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా ఉప వైధ్యాధికారి కార్యాలయంలో డివిజన్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్, వాక్సినేషన్ కార్యక్రమాలను పక్కగా అమలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ తారాసింగ్, డీపీవో రేణయ్య, అశోక్‌ప్రసాద్, వైద్యాధికారులు, పర్యవేక్షణ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులపై దాడి హేయం

అచ్చంపేట టౌన్, నవంబర్ 23 : దివ్యాంగులపై కాంగ్రెస్ కార్యకర్తల దాడులు హేయమైన చర్య అని ఎన్‌పీఆర్‌డీ ఇండియా నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఎన్‌పీఆర్‌డీ ఇండియా తెలంగాణ రాష్ట్రం మొత్తం ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతూ ప్రచారం సాగిస్తున్నారన్నారు. గురువారం మహదేవ్‌పూర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆ సంస్థ బల్మూర్ మండలం గౌరవ అధ్యక్షుడు విజయ్‌పై ఒకేసారి ముగ్గురు కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డిదాడికి పూనుకున్నారన్నారు. ఇలాంటి దాడులు మరీ దగ్గరుండి నడిపిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇంతియాజ్, బల్మూర్ మండల ప్రధాన కార్యదర్శి మునీర్, రాము, ఆంజనేయులు, రామస్వామి, శేఖర్ పాల్గొన్నారు.

## ఆడపిల్లలను రక్షిద్దాం.. చదివిద్దాం

అమ్రాబాద్, నవంబర్ 23 : ఆడపిల్లలను రక్షించుకొని గొప్పగా చదివించుకుందామని ఐసీడీఎస్ ఏపీవో కమల అన్నారు. గురువారం మండలంలోని మన్ననూర్ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో భేటి బచావో–భేటి పడావో కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా చూసుకోవాలని, బాలికల హక్కులు, లింగనిర్ధారణ, బాల్యవివాహాల వల్ల అనర్థాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు.

## ఘనంగా సత్యసాయి జన్మదినం

అచ్చంపేట టౌన్, నవంబర్ 23: అచ్చంపేటలోని సత్యసాయిబాబా ఆలయంలో జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు ఓంకారం సుప్రభాతం నగర సంకీర్తనతో ప్రారంభించి, ఉదయం 10 గంటలకు సామూహిక సత్యసాయిబాబా వ్రతాలు నిర్వహించారు. అనంతరం నారాయణసేవ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అధేవిధంగా వేడుకలలో భాగంగా నిరుపేదలకు రగ్గులు పంపిణీ చేసి సాయంత్రం రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కన్వీనర్ పోల వెంకటేశ్వర్లు, రాంచంద్రారెడ్డి, రమేశ్, అశోక్, సురేశ్, స్వామి, నాగరాజు, ఉమామహేశ్వర్, మహిళా సేవాదళ్ సభ్యులు, అరుణ, రజిత, లావణ్య, లక్ష్మి, శ్రావణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.